


# సెంటిమెంట్... నీ విలువెంత?

**మంత్రవాది శ్రీలలిత**

నిద్రలో ఒక్కసారి ఉలిక్కిపడి లేచింది మాధవి వళ్ళంతా చెమటల్లు, ఊపిరాడనట్టుంది

దాహంగా ఉంది లేచి కూజాలోంచి నీళ్ళు గ్లాసులోకి వంపుతోంది అప్పుడే మెలుకువ వచ్చింది శ్రీదర్‌కి మాధవి వైపు చూసి నిట్టూర్చాడు ఇదే వరస వారం పది రోజుల్నించి మనసులో ఏదో మదనపడుతోంది పట్టి మనిషి అయినా తను ఇంత బాధపడేవాడు కాదేమో! ఈ మధ్య మరీ సన్నబడిపోయి ఉట్టి కడుపే కనిపిస్తోంది

ఎనిమిదో నెల వచ్చేసింది త్వరగా రోజులు గడిచిపోతే బావుండు ఏదో ఆలోచన మొదటిసారి చాలా కష్టపడింది అయితేనేం పండంటి మొగబిడ్డ ఆ కష్టాన్ని మరిపించాడు

ప్రక్కనే రజాయి క్రింద పడుకున్న చిన్న' జుట్టు నిమురుతూ ఆలో చిస్తున్నాడు శ్రీధర్

"మధూ !' మళ్ళీ ఉలిక్కిపడుతుందేమోనని మెల్లగా పిలిచాడు కళ్ళు మెల్లగా విప్పింది సన్నటి నీటి పొరతో, భారంగా ఉన్నాయి ఒక్కసారి గుండెల్లోంచి దుఃఖం ఉబికింది శ్రీధర్‌కి ఆమె తలని మెల్లగా, ప్రేమగా రెండు చేతుల్తో పట్టుకుని వళ్ళో పెట్టుకున్నాడు కళ్ళెత్తి చూసింది అతని కళ్ళలోకి హృదయాంతరాళాల్లో ఏదో బాధ కదులుతోంది కానీ పెదవులు మౌనంగా ఉన్నాయి

"మాధవి మన పెళ్ళయి ఇప్పటికి ఆరేళ్ళవుతోంది ఏనాడన్నా నిన్ను బాధపెట్టానా? నువ్వు నన్నిలా బాధపెట్టడం సబబేనా?' ఆప్యాయతకి మారు పేరులా ఉంది అతని గొంతు కదిలిపోయింది మాధవి 'నా మౌనం మీకు బాధ కల్గిస్తే, నా మాటలు ఇంకెలాంటి ఉద్వేగాన్ని కల్గిస్తాయో మీలో !' లోపలనుకుంది బాధగా మెల్లగా అతని చెయ్యి పట్టుకుని, పొట్ట మీద ఆనించుకుంది ఈ లోకంతో అసలు సంబంధం లేకుండా అశుభం శుభం తెలియని ఈ చిన్నారి రాగద్వేషాలు కక్షలు కార్పణ్యాల మధ్య కొట్టుమిట్టాడే ఒక మనిషి చావుకి ఎలా బాధ్యత వహిస్తుందండీ ?!" క్షణం సేపు భయం వేసింది

శ్రీధర్‌కి ఉన్మాద స్థితి లేదు కదా అని? ఏంటి ఆ ప్రశ్న?'

' మధూ నువ్వు స్పష్టంగా చెప్పాలి" అన్నాడు లాలనగా ఆమె చెంప నిమురుతూ మళ్ళీ ఆ ప్రశ్ననే తిప్పి తిప్పి అడిగింది రెండుసార్లు ఆశ్చర్యపోతున్నాడు శ్రీధర్ స్వతహాగా మితభాషి ఆమె కానీ ఇలా అర్థంలేని మాటలు ఎప్పుడూ మాట్లాడలేదు

"నువ్వు ఇలాంటి ప్రశ్న అడిగావంటే ఎవరో ఏదో విష బీజాన్ని నీలో నాటారని అనుమానమొస్తోంది మాధవి పెకిలేసెయ్యి అలాంటిదేదైనా ఉంటే లేకపోతే అదే నిన్ను మింగేసేంతగా ఎదిగిపోతుంది నీ ఈ స్థితికి కారణం ఏమిటి? కారకులు ఎవరు? ' ఆవేశం ఆవేదన పోటీగా ధ్వనిస్తున్నాయి అతని గొంతులో

"ఏమండీ" బేలగా అతనికి అతుక్కుపోయింది అనకట్ట తెగిపోయింది మాటల ప్రవాహం వేగంగా అతని గుండెల్ని తాకుతోంది

* * *

ఆ రోజు వరలక్ష్మీవ్రతం ఎర్రని పట్టు చీర, ఎర్రటి గాజులు, చేతికి పచ్చటి తోరం, తలనిండా పూలు 'పూర్ణ గర్భిణికి పుట్టెడు అందం' అని మరీ వింత కాంతి కనిపిస్తోంది మాధవిలో పసుపు రాసిన పచ్చని పాదాలకు, ఆ వెండి మట్టెలు, సన్నని అందెలు ఎంత అందాన్నిచ్చాయో భారంగా ఆమె వేస్తున్న ప్రతి అడుగు ఆమెకు అలాంటి అందాన్నిస్తోంది ముత్తైదువులందరికీ చిరునవ్వుతో పసుపు, కుంకుమ, పూలు అందిస్తోంది

' ఎంతైనా మాధవిలో ఉన్నది అణుకువైన అందం రెండూ కలిసి ఉండటం కష్టం కదూ ?' ఎవరో అన్నారు గాలి వాటంగా వినిపిస్తున్నాయి మాటలు

నెలలు ముదిరాయట కదూ! !'

అవునట!"

"మొదటిసారి వాళ్ళ నాన్నగారు పోయారు, ఈసారి వంతు ఎవరిదో ! కిసుక్కున నవ్వు "కడుపులో పెరుగుతోంది చిన్న నోరైనా పెద్దవాళ్ళనే మింగేస్తుంది ఒకోసారి అలాంటివాళ్ళు పుట్టి పెరిగాక ఇంక ఎలాంటి పన్లు చేస్తారో !

ఇంక మాటలు వినిపించటం లేదు మాధవికి, తన గుండె ఆర్తనాదం తప్ప అడుగు వేస్తే ప్రాణం పోతుందేమో అన్నంత అలసట స్తంభించిపోయింది అలానే ఆమె విన్న మాటలు పదునుగా గుండెల్లోకి దిగిపోయాయి

"తల్లి అందించనిదే గాలిని కూడా పీల్చలేని చిన్నారి ప్రాణం మీద అంతటి అపవాదా?! లేకపోతే ప్రాణం అందించిన తన మీదేనా?" చేతిలో ఉన్న పన్నీరు బుడ్డి ప్రక్కనే ఉన్న బల్ల మీద పెట్టింది చేతి వణుకు స్పష్టంగా కనిపిస్తోంది ఇంక నిలబడటం సాధ్యం కాలేదు పరుగులాంటి నడకతో తన గదిలోకి వెళ్ళిపోయింది

చుట్టూ బొమ్మల్ని పేర్చుకుని తన ఆటల్లో మునిగి వున్నాడు చిన్న!

" వాళ్ళు పుట్టి పెరిగాక ఇంకెలాంటి పన్లు చేస్తారో !" వాడి బాణాల్లాంటి మాటలు

అలా గదిలోకి దూసుకొచ్చిన అమ్మని అమాయకంగా, ప్రశ్నార్థకంగా కళ్ళు టపటపలాడిస్తూ చూస్తున్నాడు ఒక్క ఉదుటున వెళ్ళి వాణ్ణి గుండెలకదుముకుంది

'ఇన్నాళ్ళూ మా నాన్నలాంటి ఉన్నతమైన మనిషికి మనవడిగా పుట్టావని సంతోషించానురా చిన్నా, ఈనాడు నీ గొప్పతనం మరీ పెంచేసారీ మనుషులు ఆయన్నీ లోకం నించి నీ రాకే బయటకు పంపించేసిందట అదే నిజమైతే నేనూ, మీ నాన్నేరా బాధ్యులం నీకు ఎలాంటి మలినం లేదురా ", మాట్లాడుతూనే గబగబా సొరుగులోని ఆల్బం తీసింది "ఇదిగోరా మీ తాతగారు మమ్మల్నందరినీ క్షమించండి అని అడగరా మీ రక్తం పంచుకుని పుట్టాను కానీ మీ ఆయుషు తెంపేసి మాత్రం కాదని చెప్పరా !" వెక్కి వెక్కి ఏడుస్తోంది ఏమీ అర్థం కాని ఆ మూడేళ్ళ చిన్నారి అమ్మ చేతులు తప్పించుకుని నాన్న దగ్గరకు పరిగెత్తాడు

శ్రీధర్ గదిలోకి వచ్చేసరికి, ఫోటో ఆల్బం మొహం మీద కప్పుకుని కుర్చీలో కూర్చునుంది మాధవి ఆల్బం తీసేసాడు ఆత్రుతగా కళ్ళ నిండా తీర్చిదిద్దిన కాటుక కన్నీళ్ళతో బయటకు కారిపోయింది పెదవులు అదురుతున్నాయి

మధూ ఏంటి కణ్ణా ఇది?!" ఆమెను ముద్దుగా కణ్ణా అని పిలవటం అలవాటు

ఏమీ సమాధానం లేదు ఆ మౌనం అలాగే ఉండిపోయింది ఆ పెదవుల మీద ఇన్నాళ్ళూ-


* * * * * * *

మెల్లగా ఆమె తల నిమురుతూ 'ఎంత అమాయకురాలివి మధూ! మానవత్వం లోపించిన వాళ్ళు మాట్లాడిన మాటల్లో నిజం ఎంతుంటుందో, అది అసలు మనకు వర్తిస్తుందో లేదో కూడా అర్థం చేసుకోలేక పోతున్నావు నీకు నీ బేలతనమే శత్రువైపోయింది వెర్రి మొర్రి ఆలోచన్లు పెట్టుకుని ఆరోగ్యం ఇంకా పాడు చేసుకోకు చిన్నాతో అస్సలు అలా మాట్లాడకు తెల్లని కాగితంలాంటి వాడి మెదడు మీద నల్లని మరకల్లా అంటుకు పోతాయి ఆ మాటలు తరువాత పశ్చాత్తాపానికి అవకాశం ఉండదు!" సుతి మెత్తగా కోప్పడుతూ ఆమెను దగ్గరకు లాక్కున్నాడు లాలనగా

'మన పిల్లల్నిద్దరినీ మంచి డాక్టర్లు చేద్దాం మనుషుల్ని మృత్యుముఖం నుండి బయటపడే శక్తి డాక్టర్లకుంటుంది' మానసికంగా ఆమెలో జరుగుతున్న సంక్షోభానికి ఉపశమనం అందించే లాంటి మాటలు

కానీ ఆ మాటలు మాధవి మీద ఏమీ ప్రబావం చూపలేదని చెప్పాయి బారంగా గడిచిన నెల రోజులు చాలా నిర్లిప్తంగా గడుపుతోంది ప్రతి క్షణం పాలిపోయిన ఆమె ముఖం చూస్తుంటే చాలా దిగులుగా ఉండేది శ్రీదర్‌కి డాక్టర్ సరళ చాలా అనునయంగా చెప్పింది మాధవికి– "తల్లి మానసిక స్థితి పైన బిడ్డ పెరుగుదల అధారపడి వుంటుంది. అహ్లాదకరమైన, ఆనందకరమైన విషయాల గురించి ఆలోచించమని " ఊహు అదేమి చేస్తున్నట్లే లేదు మాధవి మథనపడిపోతోంది శ్రీధర్‌కి అసహనం పెరిగిపోతోంది ఏమీ చెయ్యలేని నిస్సహాయతతో

డాక్టర్ సరళ మాధవికి స్కాన్ చేసి, బిడ్డ పెరుగుదల అంతా సరిగా ఉందని, ఆడపిల్లగా రూపుదిద్దుకుందని చెప్పిన రోజున శ్రీధర్ ఆనందానికి అవధులు లేవు మాధవిని కబుర్లతో తీపి ముద్దులతో ముంచెత్తాడు. "సుచరిత" అని చిన్నగా మాధవి పొట్ట మీద వేలితో రాశాడు



'త్వరగా బయటకు రా ఇట్లు మీ డాడీ!'' ఆ చక్కిలి గింతలలో మనసులోని ఆనందపు జల్లులలో కిలకిల్లాడిపోతోంది మాధవి "థాంక్ గాడ్!" మనసులో నే దణ్ణం పెట్టుకుంటున్నాడు శ్రీధర్

అప్పుడు మ్రోగింది టెలిఫోన్ హాల్లో మాధవి గుండె దడదడలాడింది శ్రీధర్ లేచి వెళ్లాడు మాధవి చెవులు రిక్కించి వింటోంది రాత్రివేళ ఫోన్ వస్తేనే భయం మాటలు సరిగా వినిపించటం లేదు ట్రంకాల్ అని గ్రహించగలిగింది మెల్లగా లేచి వెళ్ళి గుమ్మం దగ్గర నించుంది

"అమ్మా నువ్వేమి భయపడకు నేనక్కడికి వస్తున్నాను నాన్నగారికి ఏమీ అవదు ఓదార్పుగా ఇంకా ఏదో చెప్తున్నాడు ఆ మాటలు విన్న మాధవికి చలి జ్వరంలా వచ్చేసింది

"ఈసారి ఎవర్ని వంతో ' ఆ కంఠం గదిలో ప్రతిధ్వనిస్తోంది చెమటలు పోసేస్తున్నాయి నడుంలో సన్నటి నొప్పి కడుపులో బిడ్డ ఎంతో బలంగా, వేగంగా తిరిగిపోతున్నట్టుంది ఫోన్ పెట్టేసిన శ్రీదర్ తనని దోషిలాగ చూస్తున్నట్టు అనిపించింది తల వంచేసుకుంది బారంగా

మెల్లగా దగ్గరకు వచ్చి భుజం మీద చెయ్యి వేసాడు శ్రీధర్ ఏం భయంలేదు మాధవి కొంచెం గుండె నెప్పి వస్తే హాస్పిటల్‌కి తీసుకెళ్లారట '' ఇంకా ఏదో చెప్తూనే ఉన్నాడు, మాధవి అలానే అతని భుజం మీదగా క్రిందకి వాలిపోయింది ఆమె భుజాలు పట్టుకు నిలబెడదామనుకున్నాడు నిస్సత్తువగా వేలాడిపోతోంది మంచు ముక్కలా ఉంది శరీరం "కణ్ణా ఇలా మంచం మీద పడుకో డాక్టర్‌కి ఫోన్ చేస్తాను" ఆదుర్దాగా, ఆర్తిగా ఆమెను పొదవి పట్టుకున్నాడు అసలే అనుమానాల మధ్య అలిసిన హృదయానికి ట్రంకాల్ అందించిన వార్త ఎంత బలమైన ఘాతమో!

"ఏమంది మావయ్యగారు?" ఇంక మాట్లాడలేక కళ్ళతో దీనంగా అర్థిస్తోంది. హాస్పిటల్‌లో చేర్పటమేనా మరెలాంటి వార్త లేదు కదా అని

"స్టాప్ యువర్ ఫూలిష్‌నెస్ మాధవి నాన్నగారికి ^^ జరగలేదు నీ మెదడు కళ్ళెం లేని గుర్రంలా పరిగెడుతోంది నువ్వనుకుంటున్నట్టు నీ వల్లగానీ, నీ బిడ్డల వల్లగానీ ఎవరికీ ఏమీ రాదు అలా వాళ్ళ జన్మలకు నేరం ఆపాదించటమే అసలు నేరం తల్లిగా, అలా మాట్లాడిన వాళ్ళని ఒక చెంప దెబ్బ కొట్టక అదే నువ్వూ పట్టుకుంటావా ?'

ఏదో చెపుతున్నాడు కానీ కన్విన్స్ చేస్తూ మాత్రం కాదు ఆ వెర్రి చూపు, ధోరణి అసలు పోలేదు మాధవికి

'వచ్చేస్తోందండీ బేబీ నెత్తిన కళంకాన్ని మోయటానికి, అబ్బా

బాధతో కంఠం వణుకుతోంది మాధవికి

గబగబా డాక్టర్‌కి ఫోన్ చేసాడు శ్రీధర్

డాక్టర్ సరళ, ప్లీజ్ త్వరగా రండి మాధవి చాలా బాధపడుతోంది హాస్పిటల్‌లో ఎడ్మిట్ చెయ్యాల్సిన అవసరం ఉందనుకుంటే ఆమెను కదుపుతాను డాక్టర్ లేకపోతే ఒక సెడెటివ్ ఇచ్చి ముందు తనని కామ్‌డౌన్ చెయ్యాలి డాక్టర్ ప్లీజ్. దయచేసి ఇంటికి రండి '' ఇంక మాటలు పొడిగించకుండా ఫోన్ పెట్టేసి మాధవి దగ్గరకు వెళ్లాడు శ్రీధర్

శిలలా అలానే కూర్చునుంది మాధవి ఎంతో భయంగా ఉంది శ్రీధర్‌కి భ్రమో ఏమో ఎడమ కన్ను అదురుతున్నట్టుంది చేత్తో ఆ కన్ను మూసుకుంటూ!

'భగవంతుడా! మా ఇద్దరి అన్యోన్యత మీద ఎవరి దృష్టి పడిందో? మధుకి ఏమీ జరగకుండా కాపాడు నా జీవిత భాగస్వామి అయిన ఆమెను నా ఆయుషులోనూ భాగస్వామిని చెయ్యి ! అలా ప్రార్థనలో బలం కూడదీసుకుంటున్నాడు శ్రీధర్, డాక్టర్ సరళ కాలింగ్‌బెల్ కొట్టింది

లోపలికొస్తూనే బ్రిస్క్‌గా పనిలోకి దిగిపోయింది ఆమె పల్స్ చూసి, అనుమానంగా శ్రీధర్ వైపు చూసింది

"పల్స్ చాలా రాపిడ్‌గా ఉంది ఏ విషయం మీద అంత ఎక్సైట్ అయ్యారో మీ మిసెస్‌కుమీకు తెలిసే ఉంటుంది'' శ్రీధర్‌కు, ఆమెకి ఏదో ఘర్షణ జరిగుంటుందని అనుమానంతో

"నన్ను రమ్మన్నది మాత్రం చాలా ప్రాంప్ట్‌గా చేసారు లేబర్ స్టార్ట్ అయింది నర్సింగ్‌హోమ్‌కి షిఫ్ట్ చేద్దాం జాగ్రత్తగా ఇమ్మీడియట్ ఎటెంషన్ కావాలి ఆమెకి''

ఆ ఆఖరు వాక్యం అతని నవనాడులు కృంగదీసింది మరమనిషిలాగా, షెడ్డులోంచి కారు బయటకు తీసాడు గబగబా ఇంటిలోకి వచ్చి మాధవిని జాగ్రత్తగా పొదవి పట్టుకుని, కారులో కూర్చోపెట్టాడు

"ప్లీజ్ డాక్టర్ '' ఆమెకి తలుపు తెరిచి పట్టుకున్నాడు డాక్టర్ సరళ కూర్చున్నాక తలుపు వేసి, డ్రైవింగ్ సీటులో కూర్చుని స్టార్ట్ చెయ్యబోయాడు గదిలో ఒకడే పడుకున్న చిన్న గుర్తొచ్చాడు "వన్ మినిట్ డాక్టర్ '' అంటూ లోపలికి పరుగెత్తాడు హాల్లో పడుకున్న అయా దగ్గరకెళ్ళి 'అయా' 'అయా మెల్లిగా తట్టి లేపాడు

'ఏం బాబు!'' అంది

"అమ్మగార్ని హాస్పిటల్‌కి తీసుకెళ్తున్నాను చిన్న ఒక్కడే పడుకున్నాడు లేచాడంటే భయపడ్తాడు నువ్వు ఆ గదిలో నే పడుకో లోపల తలుపులేసుకో ''

గబగబా చెప్పేసి బయటికొచ్చి కార్ స్టార్ట్ చేసాడు ఎదురు చూడని పరిణామాల్ని మనిషి తట్టుకోవటం చాలా కష్టం అతని గుండె వెయ్యి రెట్లు వేగంగా కొట్టుకుంటున్నట్టనిపించింది మాదవి కోసం అతని మనసు విలవిల్లాడిపోతోంది.

"అక్కడ అమ్మ ఒకత్తే నాన్నగారి కోసం ఇలానే బాధపడుతోందేమో?! అసలెందుకీ బంధాలు '' బాధలో వైరాగ్యం వచ్చేసినట్టుంది ఆలోచన్ని పక్కకి జరిపేసాడు నర్సింగ్‌హోమ్ దగ్గర



## శత్రుఘన్‌సిన్హా నీతులు

మత్తు పదార్థాల సేవనం నేడు సర్వసాధారణమై పోయిన విషయం తెలిసిందే కాని పిల్లలు వీటికి లోనుకావడం తల్లిదండ్రుల నిర్లక్ష్యం వల్లే నంటాడు శత్రుఘన్‌సిన్హా పొగ త్రాగే అలవాటున్న తాను దాన్ని వదిలించుకోవాలనుకున్నాడట అంతే పొగ త్రాగడం మానేసాడు అది వదిలేసిన తర్వాతే యిన్నాళ్ళూ తాను చేసిన తప్పేమిటో తెలిసి వచ్చిందట అప్పుడప్పుడు 'మందు' పుచ్చుకొనే అలవాటున్న తాను దీనివల్ల ఏమాత్రం యిబ్బంది పడటం లేదట కాని ఈ అలవాటు మట్టుకు మానటం కష్టమంటున్నాడు సిగరెట్లు మానేసిన వాడు యిదెందుకు మానలేడు? అందులోనే వుంది ఆనందం మరి! ఈ అలవాటుకు కారణం తల్లిదండ్రులు పిల్లల పట్ల చూపే నిర్లక్ష్యమే కారణం అంటాడు శత్రుఘన్‌సిన్హా మరి నిజంగా మత్తు పదార్థాలకి అలవాటు పడిన వారి పట్ల జాలిత అన్నాడో లేక యాక్టింగో తెలీదంటున్నారు అనేక మంది నీతులు చెప్పే ముందు ఆచరించి చూపమన్నాడట గాంధీగారు! మరి 'అది' పుచ్చుకొని తాను చేసిన తప్పులు ఎదుటి వారి మీదకు నెట్టడం ఎంతవరకు సమంజసం?!

పడుతోంటే

అవసరమైతే సజేరియన్ సెక్షన్‌లో డెలివరీ చేస్తాను మిస్టర్ శ్రీధర్ చెప్పింది డాక్టర్ సరళ

అతనికి శోష వచ్చినట్టుంది లేబర్ వార్డ్ బయట కారిడార్‌లో ఉన్న బల్ల మీద కూర్చున్నాడు

ఇంత అస్తవ్యస్తంగా తోసుకు రావటం ఏమిటి ఒక పసికందు పుట్టబోయే తీయటి క్షణం? కళ్ళు మూసుకు కూర్చున్నాడు

అలా ఎంతసేపు కూర్చున్నాడో అతనికే తెలియదు నర్స్ వచ్చి డాక్టర్ పిలుస్తున్నారు మిమ్మల్ని అంది రూమ్ వైపు చూపిస్తూ

గబగబా లేచి వెళ్ళాడు రూమ్‌లోకి రండి శ్రీదర్ !

ఎలా ఉంది డాక్టర్ మాధవి? గుండెలోని ఆదుర్దా దాచలేకపోయాడు

నార్మల్ డెలివరీ అయిపోతుంది కానీ ఆమె కొంచెం కూడా కో-ఆపరేట్ చెయ్యటంలేదు అంత డిప్రెసివ్‌గా ఉంటే చాలా కష్టం పల్స్ చాలా తగ్గిపోయింది ఇప్పుడు బి పి కూడా చాలా ఫ్లక్చుయేట్ అవుతోంది మీరు ఆవిడ కొంచెం కన్విన్స్ చెయ్యాలి ... అయినా ఏమీ భయంలేదు కానీ ఆవిడ ... నే మీరు కొంచెం హెల్ప్ చెయ్యాలి ... !

నేనేం చెయ్యగలను డాక్టర్ నిస్సహాయంగా అనేశాడు శ్రీదర్

ఆమె మనసులో ఏదో బాధపడుతోంది ఏ విషయం మీద అన్నది మీకన్నా ఇంకెవరికీ తెలియదు ఇంకా ఏదో చెప్తూనే ఉంది డాక్టర్ సరళ

తక్కున తోచింది ఆలోచన శ్రీధర్‌కి ఎస్ డాక్టర్ ఐ విల్ హెల్ప్ హర్ బై ప్లేయింగ్ ఆన్ హర్ సెంటిమెంట్స్

* * *

మాదవి ప్రక్కనే కూర్చున్నాడు వెళ్ళి శ్రీధర్

నేను చచ్చిపోతానండీ అంటోంది ఏదో నిర్ధారణకొచ్చినట్టు

ఓ కే అసహనంగా లేచాడు శ్రీదర్ ఒక్క ఉదుటున నీ ఇష్టం వచ్చినట్టే ఇన్నాళ్ళూ ప్రవర్తించావు ఈ రోజున అంతే నిన్ను ప్రాణసమంగా చూసుకున్నందుకు నాకు మంచి బహుమానం ఇస్తున్నావు కానీ ఒకటి మాత్రం గుర్తుంచుకో మధూ ఆపేసాడు

ఏమిటది?

ఏ మనుషుల మాటలు నిన్ను ఇలా కృంగదీసాయో, ఏ విచక్షణ లేని మాటలు నిన్ను ఇలా బలహీనురాల్ని చేసాయో అలాంటి పరిస్థితులు మాటలు నీకు పుట్టబోయే బిడ్డకి కూడా నువ్విచ్చే బహుమతి అన్నమాట!

అర్థం అవ్వనట్టు చూస్తోంది

పుట్టటంతోటే తల్లిని మింగింది మిగతా వాళ్ళనన్నా మిగలనిస్తుందో లేదో సుచరిత అని పేరు పెట్టగానే సరా ? నీ కూతురు మొదట వినే మాటలు ఇవి

ఏవండీ బేలగా అంటోంది మాదవి

మధూ నీకు పుట్టిన బిడ్డకి నీలాంటి సుతి మెత్తని మనసే ఉంటుంది దాన్ని గాయపరచే పరిస్థితులు , ఈ మనుషులకు నువ్వే అందించి పోతావా పోన్లే నీ ఇష్టం నష్టజాతకురాలు నష్టజాతకురాలు అని అందరూ నీ బిడ్డని ముద్దుగా ఎలుస్తారు

ఏవండీ చాలు ప్లీజ్ స్టాప్ ఇట్ శ్రీ అబ్బా అంది నెప్పులెక్కువైన సూచన

ఆమె నుదుటి మీద చెమటని ప్రేమగా కర్చీప్‌తో అద్ది శ్రీధర్ బయటకు వెళ్ళాడు

షీ ఈజ్ రెడీ ఫర్ యూ డాక్టర్ సరళ అన్నాడు

* * *


ప్రక్కనే గులాబీ రేకులా మెత్తగా తెల్లగా ఉన్న ఆ పసికందుని చూస్తోంది మాధవి ఆ తియ్యని అనుభూతి అలా సాగుతూండగా ఇంకొక తీయని వార్త అందించాడు శ్రీధర్ ఆమె చెవిలో

నాన్నగారు కులాసాగా ఉన్నారుట హార్ట్ ఎటాక్ కాదు కడుపులో ఎసిడిటీకి అంత బాధ కలిగిందట ఈ బేల కోడలికి పుట్టిన కూతురు ఎంత గోల చేస్తుందో చూడాలని చాలా ఆత్రుతగా ఉందిట

చెవిలో అతని మాటల హాయి గుండెల్లో స్పందిస్తోంది మాదవికి

నా స్వీట్ మదూ ఎంత మనోవ్యథ చిత్రవధ అనుభవించావు? మనిషి గుడ్డి నమ్మకాలకి అంతగా బానిస కాకూడదు మాధవి జీవితంలో ఏ మంచిని సాధించనివాళ్ళు వాళ్ళలోని వెలితిని ఇంకొకళ్ళ జీవితాల్లో సృష్టిస్తారు అలాంటి వాళ్ళ మాటలకు ఎలువనిచ్చి ఇంతవరకు తీసుకొచ్చావు నీకేమైనా జరిగుంటే నేను మిగిలి ఉండేవాణ్ణి కాదు మధూ ! ఆర్తిగా ఆమెని పొదవి పట్టుకున్నాడు

ఆనందబాష్పాలు జలజలా కారుస్తూ అతనిలో ఒదిగిపోయింది మాధవి డామ్ దీజ్ సెంటిమెంట్స్! మనసులో అనుకుంటున్నాడు శ్రీధర్ ●



## టీ.వీ. ఎక్కువగా చూస్తే...

టీ వీ ఎక్కువగా చూసిన పిల్లల తెలివితేటలు మందగిస్తాయని ఈ మద్యనే అమెరికాలో జరిగిన సర్వే వెల్లడించింది న్యూజెర్సీ ప్రాంతంలో జరిగిన ఈ సర్వే వలన ఎక్కువసేపు టి వి చూసే పిల్లలకు పరీక్షల్లో మార్కులు తక్కువ వస్తున్నట్లు తెలిసింది టి వి కార్యక్రమాలు 13 సంవత్సరాలు లోపు పిల్లలపై ఎక్కువ ప్రబావం చూపెడుతున్నట్లుగా ఈ సర్వే ద్వారా గ్రహించారు టి వి కార్యక్రమాలు ఎక్కువగా చూసే పిల్లలు లెక్కల్లో బండ సున్నాలు తెచ్చుకుంటున్నారట ఇది ఇలా ఉండగా దక్షిణ కొరియాలో ఇదే మాదిరి సర్వే ఒకటి స్కూలు విద్యార్థుల మీద చేయగా అక్కడ 13 సంవత్సరాల పిల్లలకు లెక్కల్లో ఎక్కువ మార్కులు వస్తున్నట్లు వెల్లడి అయింది దీనికి కారణము ఏమిటయ్యా అంటే అక్కడ పిల్లలు టి వి కార్యక్రమాలు చాలా చాలా తక్కువ చూస్తారట మన దేశములో కూడా ఇటువంటి సర్వే ఒకటి చేస్తే బాగుండదూ? ●